## అంతరాత్మ హరిగల డంతే చాలు

అంతరాత్మ హరిగల డంతే చాలు యెంత కెంత చింతించ నేలా పెరవ ||పల్లవి||

వెనక జన్మపుగతి వివరించి నే నెరగ అనుగు మీదటి జన్మ మది యెఱగ ననిచి

యీ జన్మము నానాట దెలిసేము యెనసి యీ భవముల కేలా పెఱవ ||అంత||

నిన్నటి దినము కత నిమిషమై తోచీని కన్నుల రేపటి చేత కానగరాదు పన్ని

నేటి దినము మున్ను నోచినట్లే యెన్నగ నెందుకునైనా నేలా పెఱవ ||అంత||

పరము నిహము నేబైకొన నా యిచ్చగాదు హరి శ్రీవేంకటపతి యఖిల కర్త

శరనంటి నాతనికి స్వతంత్ర మతనిది యిరపైతి నింకా నాకేలా పెఱవ ||అంత||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla